స్కెచ్

# ముందడుగు(?)

వడ్లపట్ల దయానందం

"అరటి పండు తొక్కా ...తేగల చెత్తా కావ్యవస్తువులు కాదగినపుడు ఏది కథా వస్తువు కారాదు?" అన్నది మావాడి సూటి ప్రశ్న పోనీ ప్రశ్న అనుకునేబదులు సంశయం అనుకుంటేనే కాస్త సజావుగా ఉంటుందేమో! పై రెంటిలో రెండోదానికి అంతగా ప్రాముఖ్యం లేకపోయినా, మొదటిదాని కొక విశేషమైన ప్రాముఖ్యంలేకపోలేదు అందుకే కొంతమంది కావ్యవస్తువు కాదగ్గవస్తువుగా దాన్ని నిర్ణయిస్త అయితే మావాడికి దాని ప్రాముఖ్యం అర్థంకాక కాదు ఆ మాటంట .అసలు మావాడసలు వాడిలాంటి వాడసలుక్రపంచకంలోనే లేడని భావిస్తాడు ఘట్టిగా మాట్టాడితే అసలు వాది స్తాడు కూడా

ఇలానే అదునాతన యువతుల పట్ల . మొన్నామధ్య ఇంగ్లీషులో జడిసిపోయి బెదిరి పోయిన ఒక బ్రహ్మచారి ఈమధ్య తెలుగులో 'రుద్రాణి'గారి రౌద్రానికి గురైనప్పడు ముందుగా బేజారైపోయింది మావాడే అసలు మరీ బొత్తిగా వాడికిభయం ఈమధ్య ఎందుకు పుట్టిందంటే. పిట్టగోడల్లేని డాబాపై కెక్కి వాడి చిన్నారి చెల్లమ్మ చిట్టిచిట్టి పాటలు పాడుతూ చివరికల్లాపోయి-"అడుగు ముందుకి వేయుమా ఆంధ్రమహిళా .. ఆ. ఆ ఆ—" అంటూ ఆలాపనకి పూనుకుని .. కాలు పైకెత్తి ముందుకి అడుగేశేయడానికి సిద్ధపడిందట అమట్న వీడిగుండె లదిరిపోయి రెక్కపుచ్చు కుని ఈవతలకి లాగి వీపుకురికీ ఒకటి తగల్ని చ్చాట్ట... వాడి మాతృమూర్తి "ఎందుకురా ఆడపిల్ల నల్లా కొట్టుకుంటావ్" అని చెడమడా వీడికే చీవాట్లు పెట్టిందంట....ఇక వాడి శ్రీమతి సరేసరి. . లాలనగా ఒడిలోకి తీసుకుని.... లాలించి ఊరడించి "పాడమ్మా .మల్లాపాడు ఆ చరణమేపాడు....ఈసారేవంటారో చూస్తా" నంటూ ధవామని చెంగు నడుంకి బిగించిం దట....ఆ ఫళాన్న వీడికి ఏం మాట్లాడాలో తోచక అదిరిపోతూ నసిగాట్ట .."ఊహుఁ.. అదికాదనలువిషయం చివరివరకూ పోయి అడుగు ముందుకు వెయ్యాపోతూంటేనూ"అని అదిసరే ముందడుగంటూంటే మాట గుర్తు కొచ్చింది . అసలు ఈ ప్రపంచకంలో మాన వుడు మొదటగా పుట్టినపుడు . అసలు మనిషి మొదటగా పుట్టడంఅంటే కొంతమంది ఒప్పకో రేమో మళ్ళా మనిసి మనిసిగా ఎక్కడవుట్టా డన్నలు....ఏదో జంతురూపాంతరమే మొదటి మనిసిరూపం అసలని కొంతమందనవచ్చు. . అందుకనే అస లప్పట్నుంచీ ఇప్పటిదాకా చకచక అడుగులు ముందుకేసేస్తూ ఉండ బట్టే... ఈనాటికైనా లిప్‌స్టిక్ పూసుకోగలుగు తున్నాం, ఇడ్డెన్నులు తినగలుగుతున్నాం . ఇవానాల్లో ఎగిరి పోగలుగుతున్నాం అస్సలు మనమీద మనమే అక్కులకోసం దెబ్బలాడుకో గలుగుతున్నాం కనుక ముందడుగన్నది వద్దనుకున్నా ఆగేది కాదు నిత్యజీవితంలో అసలు ముందడగందే ఏపనీ కాదు అందుకే కదూ మరి ఈ కాలంలో పెళ్ళిళ్ళుకూడా పిల్లా పిల్లాడూ ముందడుక్కుని మరీ తర్వాత చేసు కున్నారూ కనుకనే వల్లానికి సీరు పార్లుకు పోయేట్టు నిజం దేవుడు (?) ఎరిగేట్టు ... సంపాదకుల్ని అప్పడప్పడూ ఉన్నవీ లేవీ కలిపేసి తెగపొగిడెయ్యాల్సిన పని కొంత మంది రచయితలమీద పడిపోయేట్టు—ఈ ముందడుగన్నది కూడా తప్పని విషయం.... ఆపినా ఆగని ఇనయం ఎందుకంటే మనిసికి కళ్ళున్న భాగం ముందయింది కనుక ఒకవేళ వెనక్కి చూడాలనుకున్నా ఆ కళ్ళున్న ముందు భాగం, ముందుండక తప్పదు కనుక ...అసలు

మనిసి ఎప్పటికైనా వేసేయాల్సింది ముందడుగే ఐపోయింది. అయితే—

రోడ్లప్రక్క పేవుమెంట్లమీదా, రైల్వే ఫిలాటుపారాల అంచుల మీదా....ధూమ శకటాల పుట్ బోర్డులమీదా....ఏ అరటిపండు తొక్కలో పడిఉంటే...ఆయా స్థలాల్లో మనంవేసే ముందడుగు మూతి పళ్ళు రాలిపోవడానికే సాయపడిపోగల ప్రమాదం లేకపోలేదు అందుకే ముందడుగంటూ అడుగు ముందుకేసే ముందు ముందర ఏముందో చూచుకు మరీ వెయ్యకపోతే .. వెనక్కి తిరిగి ఏ ఆసపటాలంలోనో లక్షణంగా చేరిపోవలసిరాక తప్పదు కనుకనే అసలు మన పెద్దాళ్లల్లో కొందరు సీరియస్‌గా ఆలోచించిన మీదట....మనుషుల బ్రతుకుల్లో ఈ ఫిలాటుపారాల్లాంటివి .. పుట్‌బోర్డుల్లాంటివి కనిపెట్టేసి హక్కులనే కొన్నింటిని ..అరటిపండు తొక్కల్లా భావించేసి అందుబాటులో ఉండకుండా అల్లంతదూరాన అట్టేపెట్టేశారు అయినా ఊరుకున్నావాఁ మనం? ముందడుగులు వేసుకుంటూ ఆ దూరానికే పోయి మన పెద్దవాళ్ళు అరిటిపండు తొక్కలని భ్రమించి ఉంచినవాటిని ఖండించి పారేసి, పదండి ముందుకి పదండి అంటూ తోసుకుపోతూనే ఉన్నాం.

అందుకే మావాడంటూ ఉంటాడు, ముందు ముందు ముష్టివాళ్ళు సైతం ముందడుగేసేయగల ప్రమాదం లేకపోలేదని

"అఖిలభారత ముష్టి మహాజనసంఘం"ఏల సాపన కారాదూ? దాని సభ్యత్వం కోట్లసంఖ్యకి చేరగల అవకాశం లేదా?

మావాడంటున్నమాట నిజమే . . మరొక్క అడుగు ముందుకేసేస్తే చాలు, వాళ్లంత పనీచేసి తీరగలుగుతారు ఎందుకంటే ముందుముందున నయాపైసలు అమల్లోకి రాబోతున్నాయ్ .... ఆచరణలోకి వచ్చాకగాని ముందడుగెయ్యాల్సిన అవసరం ఉందని గుర్తించలేరా మహాజనం పాపం . . అరవైనాలుగోవంతు కనిష్ఠ ధర్మ పరిమితి .... నూరోవంతుగా మారిపోవడంలో వాటిల్లగల తీవ్రనష్టం....నయాపైసలు అలా ఆచరణలోకి వచ్చాకకాని బోధపడదా జనానికి. ఈ నయాపైసలు అలా ఒక వర్గానికి కల్గించే తీవ్రనష్టాన్ని అరికట్టి రక్షణ కల్పించవలసిన భారం పాలకుల మీద ఎంతైనా ఎందుకులేదూ? ఇది నిక్కచ్చిగా ప్రజాసమస్య ఎందుక్కాదూ.. కోటానుకోట్ల 'భారతీయ ముష్టి మహాజనం' ముక్తకంఠంతో ఒక నినాదాన్ని చేపట్టవలసిన అవసరం ముందు ముందెలానూ ఏర్పడక తప్పదు అదాలోచించే ముష్టిమహాజనం ముందుముందు ముందడుగేయగల ప్రమాదం లేకపోలేదని మావాడు ముందుగానే ముచ్చటిస్తూంటాడు ....

కాలేజీల ఆవరణల్లో క్లాసులకి పోబోయే ముందు .. యుద్ధానికి పోతున్న పటాలాల్లా మార్చింగ్ చేస్తూ తరలిపోయే విద్యార్థినుల మురాలకి సైతం ... ముందుండి ముందడుగేయించే "కమేండ్రెస్" ఒకామె ఉండవలసిరాక తప్పడంలేదు... లెక్చరర్‌వచ్చాక క్లాసులో ఎంటరయ్యే ఆ పటాలంనుంచి క్లాసులోకి ముందడుగేసే మనిషి ముస్నాటఅరవయ్యేదు రోజులూ ఒకామే ఐఉంటుంది.. .అలా ముందడుగేసే ఆ మనిషే విద్యార్థులచేత గోడలమీద సైతం పొగడబడిపోవడంకద్దు... ఆ ప్రత్యేకతే సదరు పటాలాలయొక్క మనస్తత్వం వ్యక్తపరుస్తూంటుంది .. ముందడుగేయాల్సిన కార్యక్రమంలో అందరూ ముమ్మరంగా పాల్గొంటూ కూడా... మనసుల్ని వెనదిగబెట్టేసినట్టు ప్రవర్తించే అధునాతన యువతుల స్వభావమే.... ప్రవర్తనే వైరితలలు కొన్నింటికి మూలమన్న యదార్థం గ్రహించగలిగితే ధన్యులమే.... ఇంతకీ అసలు విషయం, మనం ముందడుగెప్పుడూ వేస్తూనే ఉంటాం....కాని ఎటొచ్చీ మనం జాగ్రత్తపడవలసిందల్లా అడుగు కాస్తాపోయి ఏ అరటిపండు తొక్కమీదో పడకుండా చూచుకోవడమే....అందుకే ఈ అరటి పండు తొక్కకి మనుషుల బ్రతుకుల్లోనూ, నాగరికతలోనూ అంతటి ప్రాముఖ్యం ఉన్నదన్నమాట. కాబట్టే అది కావ్యవస్తువు కాదగిందని పెద్దల అభిప్రాయం .... కనుకనే ఏది కథావస్తువు కారాదు? అన్నది మావాడి సంశయం....ఈ సంశయం సమంజసంగా లేదూ మరీ!....